



నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 22 జులై 2025

పేజీలు 8



## గ్రామపటం గీసేశారు

**- కాలేజీ ముందు కుడిఎడమల స్మశానం**

**- ఫోర్ లేన్ కుడిపక్క క్రాస్ రోడ్డుకు ఎదురుగా సబ్ స్టేషన్**

**- ఆ రోడ్డు నుంచి హైవే వరకు ఏపిఐఐసి ప్రత్యక్షం**

**- ఎడమపక్క చెరువులోకి లాగబడిన ఎన్జీవో కాలనీ**




### - హైకోర్టుకే తప్పుడు పత్రాలు

అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువును సంకనాకించేందుకు పాతికేళ్ల ముందే పక్కా స్కెచ్ గీసేసింది. అందుకనుగుణంగా వాళ్లు తయారు చేసి పెట్టుకున్న గ్రామ పటం చూస్తే అటు తాళ్లపాక వాళ్లు, ఇటు బోయినపల్లి వాళ్లు నోరెళ్లబెట్టాల్సిందే! రెవెన్యూ అధికారులకైతే దిమ్మ తిరిగి బొమ్మ కనపడుతుంది.

### - మొత్తమ్మీద చెరువును సంక నాకించేశారు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్**

అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీది దక్షిణ ముఖ ద్వారం. అక్కడి నుంచి చెన్నయ్ – హైదరాబాద్ జాతీయ రహదారి అంటూ ఇటుగా అర కిలోమీటరు ఉండొచ్చు. ఈ అర కిలోమీటరు పొడవునా ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డు ఉంది. ఆ రోడ్డంతా తాళ్లపాక చెరువులో వేసిందేనన్న ఆరోపణలు కొద్ది నెలలుగా వెల్లువెత్తాయి. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఆ రోడ్డంతా చెరువులోనే ఉందని ధృవీకరించారు. తర్వాత యూనివర్సిటీ యాజమాన్యానికి నోటీసు పంపారు. దిక్కుతోచని స్థితిలో వాళ్లు చెప్పిన సమాధానంతోగానీ, చెప్పించిన కట్టుకతలతోగానీ తహసీల్దారు సంతృప్తి చెందలేదు. దీంతో ఆ రోడ్డును తొలగిస్తున్నామంటూ మరో నోటీసు పంపారు. విషయం పీకలదాకా వచ్చేసరికి రెవెన్యూ అధికారులకు, యూనివర్సిటీ యాజమాన్యానికి సంధి కుదిరింది.

**హైకోర్టుకు తప్పుడు పత్రాలు**

రోడ్డు నిలబడాలంటే ఉన్న ఏకైక మార్గం హైకోర్టుకెళ్లి స్టేతెచ్చుకోవడం. వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం ఆ పని చేసేసింది. అయితే నెల రోజులు స్టే పొందడానికి వీలుగా తప్పుడు సమాచారమంతా పెట్టేసింది. తర్వాత అధికారులకు ఈ విషయం తెలిసి(కౌంటర్ వెయ్యాలి కాబట్టి ఆ పత్రాలన్నీ వీళ్లకు వస్తాయి) వాళ్లు ఒణికిపోయారు. కేసు కొనసాగితే మీ కొంపతోపాటు మా కొంప కూడా కొల్లేరవుతుందని చెప్పి యాజమాన్యాన్నీ ఒణికించారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాలకూ, కోర్టులకు ఉన్న తేడా తెలిసొచ్చిన కబ్జాదారులు కేసు వెనక్కి తీసుకున్నారు. పైన చెప్పిన "సంధి" కాలాన్ని పొడిగించుకుని రెవెన్యూ అధికారులు ఆ రోడ్డు జోలికి రాకుండా చూసుకుంటున్నారు.

**స్టే వచ్చినంత మాత్రాన కేసు పోదుగా!**

అప్పటికే స్టే తెచ్చుకున్నారన్న విషయం ఊరూవాడా పాకిపోయింది. దాన్ని అలానే మెయింటైన్ చేయాలనుకున్నారు. వీళ్ల కుతంత్రాలపై పూర్తి అవగాహన ఉన్న "నేటి దినపత్రిక సూర్య" ఆ కేసు నెంబర్ సంపాదించి స్టేటస్ చెక్ చేసి విషయం తెలుసుకుంది. ప్రజలకు తెలియజేసింది. తహసీల్దారు అంత స్పష్టంగా నోటీసు ఇచ్చినప్పటికీ హైకోర్టులో స్టే ఎలా వచ్చిందనే అనుమానంతో ఉన్న "సూర్య"కు

మిగతా 2లో

## పొంచివున్న సీజనల్ వ్యాధులు


-వైద్య అధికారులు సీజనల్ వ్యాధులు పై అవగాహన కార్యక్రమాలు ఎక్కడ?

-డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌కు అవకాశం

-పరిసరాల పరిశుభ్రతే వ్యాధులనివారణకు ప్రధానము

-జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండొచ్చు

2లో







## పేదలను అభివృద్ధి పథంలోకి నడిపించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- కోళ్లబైలు - 1లో ఘనంగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్,ఎమ్మెల్యే జహా

2లో



# పేదలను అభివృద్ధి పథంలోకి నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పేదలను అన్నివిధాలుగా అభివృద్ధి పథం లోకి నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రకటించారు. సోమవారం మదనపల్లి రూరల్ మండలం కొళ్లబైలు-1 నందు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనార్టీశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి, అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘ విరామం అనంతరం మదనపల్లికి రావడం జరిగిందన్నారు. మైనార్టీలను అభివృద్ధిపథాన నడిపించడంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చూపించిన చోరవ ప్రశంసనీయమని కితాబునిచ్చారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంత్రం కాకుండా కాపాడటంతోపాటు,అక్కడ వాణిజ్య సముదాయాలు ఏర్పాటుచేసి ఆదాయ వనరులు వచ్చేలా చేయడంపట్ల అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించడం జరుగుతోందని దీనికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చాలా బాగుందన్నారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడమే కాకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కృషి చేయడం జరుగుతోందన్నారు.ఒకవైపు రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుంటే మరోవైపు పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని,అలాగే రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన కోసం పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు.వేలకోట్ల రూపాయలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఒప్పందాలను ప్రభుత్వం చేస్తుందని,తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గట్టి ఎక్కించే విధంగా తన అపార అనుభవంతో ప్రభుత్వాన్ని నడిపిస్తూ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడం జరుగుతోందని చెప్పారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నిరంగాలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతుందని చెప్పారు.ఒకవైపు ఎన్నికల హామీలను అమలు చేస్తూనే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నా మన్నారు.అర్హులందరికీ తల్లికి వందనంతోపాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,యువతకు ఉద్యోగాలు,రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ప్రభుత్వ



ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరీ,టౌన్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, కోళ్లబైలు ఇంచార్జి రాటకొండ శ్రీనివాసులు నాయుడు,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం, డి.రమేష్ రెడ్డి,మోహన్ రెడ్డి,తమ్మిశెట్టి రామకృష్ణ,డ్యాన్స్ రెడ్డెప్ప,రెడ్డి రాయల్, రామిశెట్టి రెడ్డి కేశవ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,మహిళలు,అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

---

# పొంచివున్న సీజనల్ వ్యాధులు

**చిట్వేలి మేజర్ న్యూస్:** రాబోయేది వర్షాకాలం కావడంతో వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరుచేరి. దాంతో ఆ నీటిలో దోమలు, సూక్ష్మక్రిములు వృద్ధి చెంది వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే రాబోయే రోగాలకు దూరంగా ఉండవచ్చు వానకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులు, వాటి లక్షణాలపై అవగాహన కలిగి ఉంటే వాటి నుంచి బయటపడొచ్చు

**వైద్య అధికారులు సీజనల్ వ్యాధులు పైఅవగాహన కార్యక్రమాలు ఎక్కడ?**

**నివారణ చర్యల్లో వైద్య సిబ్బంది..**

ప్రజలు వ్యాధి బారిన పడకుండా వైద్యాధికారులు, సిబ్బంది అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి.రైల్వే కోడూరు నియోజకవర్గం, పరిధిలో ఆలా కార్యక్రమాలు నిర్వహించిన ధాకలు ఎక్కడ కనిపించడం లేదు అనే విమర్శలు వస్తున్నాయి అలాగే వానకాలంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర వ్యాధులు ప్రబలే ముప్పు పొంచి ఉంది. సాధారణ జ్వరం, జలుబు:లిసీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మక్రిములతో వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి, నీటి ద్వారా మానవ శరీరంలోకి సూక్ష్మజీవులు ప్రవేశిస్తాయి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది. జ్వరంతోపాటు కొంతమందికి దగ్గు, కీళ్ల నొప్పులు ఉంటాయి. వైరల్ జ్వరం మూడు నుంచి వారం వరకు ఉంటుంది.

**హైపటైటిస్-ఏ.:**వానకాలంలోహైపటైటిస్-ఏ(కామెర్లు) వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇది కాలేయ కణాల్లో సంక్రమణతో కలుగుతుంది. ఈ వ్యాధి సూక్ష్మక్రిములు కలుషితమైన ఆహార పదారాలు, తాగునీటి నుంచి శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాలేయ వ్యాధి కారణంగా బైలురుబిన్ పరిమాణం పెరుగుతుంది. ఈ కారణంగా శరీర భాగాలు పసుపు రంగులో కనిపిస్తాయి.

**మలేరియా.:** ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడంతో మలేరియా సోకుతుంది. మలేరియా రోగిని దోమకుట్టి రక్తం పీల్చినప్పుడు రోగ కారకమైన పరాన్నజీవి దాని కడుపులోంచి ప్రవేశించి పెరుగుతుంది. ఆ దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు పరాన్నజీవి ఆ వ్యక్తి రక్తంలోకి చేరి వ్యాధి సంక్రమింపజేస్తుంది. మలేరియా వ్యాధి నాలుగు రకాలుగా ఉంటుంది. ప్లాస్మోడియం వివక్స్, ప్లాస్మోడియం ఫాల్సిపరం, ప్లాస్మోడియం మలేరియా, ప్లాస్మోడియం ఓవలే. చివరి రెండు రకాలు చాలా అరుదుగా కనిపిస్తుంటాయి.

**త** వైరల్ ఫీవర్ మాదిరి అకస్మాత్తుగా జ్వరం వస్తుంది. పగలు కుట్టే ఎడిస్ అనే దోమలతో వస్తుంది. ఇది ఒక సాధారణ వైరస్ జ్వరం. తగ్గినట్లు అనిపించి వారం, పది రోజుల్లో మళ్లీ తిరగబెడుతుంది. తలనొప్పి, ఒంటినొప్పి, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయి. ఒక్కోసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావంతో కాళ్లు, చేతులు, ముఖం, వీపు, ఉదర భాగాల చర్మంపై ఎర్రగా కందినట్లు చిన్న చిన్న కురుపులు కనిపిస్తాయి. కండ్ల నొప్పి, శరీరంపై చిన్న చిన్న దద్దుర్లు, జ్వరం లక్షణాలు ఉంటాయి.

**పైలేరియా వ్యాధి:** పైలేరియా క్యూలెక్స్ దోమతో వ్యాప్తి చెంది ఎవరికైనా సోకే ప్రమాదముంటుంది. తరుచూ వచ్చే జ్వరం, సంకలు, గజ్జల్లో బిల్లలు కట్టడం, వెదురు పాముతో మొదలై క్రమేణా అవయవాల వాపునకు దారి తీస్తుంది. ప్రత్యేకించి కాళ్లు, చెతులు, వరబీజము, జ్ఞానేంద్రియాలు పాడవ్వడం ఈ వ్యాధి ముఖ్యలక్షణాలు.

**మెదడు వాపు వ్యాధి.:**మెదడువాపు వ్యాధి క్యూలెక్స్ అనే దోమ కుట్టడంతో వ్యాపిస్తుంది. ఈ వ్యాధి జపనీస్ ఎన్సెఫలైటిస్ వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా అక్టోబర్, నవంబర్ మాసాల్లో నాలుగు నుంచి 12ఏండ్ల లోపు వయసున్న పిల్లల్లో వస్తుంది. హఠాత్తుగా జ్వరంతో కూడిన ఈ వ్యాధి తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది. పంట పొలాల్లోని నీటిలో ఈ దోమ నివసిస్తుంది.

**టైఫాయిడ్..**వర్షకాలంలో టైఫాయిడ్ కేసులు పెరిగే అవకాశం ఉంది. ఇది సాల్మోనెల్లా టైపీ బాక్టీరియాతో వస్తుంది. కలుషిత నీరు తాగడం, కలుషిత ఆహారం తినడంతో ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

**చికున్ గున్యా:**చికున్ గున్యా జ్వరం దోమ కాటుతో వస్తుంది. ఇది ఎడిస్ అనే దోమతో వ్యాప్తి చెందుతుంది. తలనొప్పి, వాంతులు, వికారంతోపాటు హఠాత్తుగా జ్వరం వస్తుంది. చేతి వేళ్లు, కాళ్ల నుంచి మొదలు శరీరంలోని అన్ని కీళ్లను బాధిస్తుంది. సరిగ్గా నిలబడలేని పరిస్థితి. జ్వరం తగ్గినా నొప్పులు ఎక్కువ కాలం ఉంటాయి. చికున్గున్యా సోకితే మొదటి రెండు, మూడ్రోజులు జ్వరం ఎక్కువగా ఉంటుంది. ఎడిస్ అనే దోమలు అధికంగా ఇంటి పరిసరాల్లోనే ఉంటాయి. పాత్రలు, ప్లాస్టిక్ వస్తువులు, పూలకుండీలు, డ్రమ్ములు, టైర్లు, ఎయిర్ కూలర్లు, చెట్టుతొర్రలో అధికంగా ఉంటాయి.

**వానకాలంలో విషజ్వరాలు** :వ్యాప్తిచెందే అవకాశాలు ఎక్కువ. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో జూలై నుంచే ప్రతిష్టాత్మకంగా పలు రకాల కార్యక్రమాలు చేయాలి నిల్వ ఉన్న నీటిని తొలగించడం,పరిసరాలపరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించచాలి

**సీజనల్ వ్యాధులుపట్ల అప్రమత్తతే ప్రధానం.**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల బారి నుంచి రక్షణ పొందవచ్చు. దీనిలో ప్రధానం గా ఇండ్ల ముందు వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. జన సమూహం ఎక్కువగా ఉన్న చోట తిరగరాదు. వర్షంలో తడవకుండా చూసుకోవాలి. మాస్క్ ధరించడంతో వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు. తరచూ చేతులను సబ్బుతో కడుక్కోవాలి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:.**భోజనం చేసే ముందు తప్పనిపరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి.నిల్వ పదార్థాలు తినరాదు. తాజా పండ్లు తీసుకోవాలి.తడిచిన బట్టల్లో ఎక్కువ సేపు ఉండకూడదు. మాస్క్ తప్పనిసరిగా ధరించాలి.కాచి చల్లార్చిన నీటిని తాగాలి. బయటి ఆహారం తినకూడదు.రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తాగాలి. కూలర్లు, టైర్లు మొదలైన వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.శరీరం మొత్తాన్ని కప్పి ఉంచే దుస్తులు ధరించాలి.మురుగు కాల్వల్లో చెత్తాచెదారం చేరకుండా చూడాలి. దోమతెరలు వాడాలి. ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు పెట్టాలి.

**ఆయిల్ బాల్స్‌తో దోమలకు చెక్**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పంచాయతీ మునిసిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ.పెట్టి దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి ఆయిల్‌బాల్స్ తయారు చేసి వాటిని నీటి గుంటల్లో వదులుతు. ఆయిల్‌బాల్స్ తయారీ ఇలా..రంపం పొడి(చెక్కపొడి), తవుడు, ఇసుక, సున్నం మిశ్రమాన్ని ఇంజిన్ ఆయిల్‌లో కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక వస్త్రంలో లేదా తట్టు సంచిలో బాల్స్‌లా తయారు చేయాలి.ఇలా తయారు చేసిన బాల్స్‌ను ఇంజిన్ ఆయిల్‌లో గంటపాటు నానబెట్టాలి. నానబెట్టిన ఆయిల్ బాల్స్‌ను ఒకటి లేదా రెండు చొప్పున మురుగు కాల్వలు, నీటి గుంటల్లో వేయాలి.ఇలా వేయడంతో దోమలను లార్వా దశలోనే అరికట్టవచ్చు. ఆయిల్‌బాల్స్ తయారీకి ఖర్చు తక్కువగా అవుతుంది. ఆయిల్‌బాల్స్ విధానంతో డెంగీకి కారణమయ్యే దోమలు వృద్ధి చెందవు.నీటి గుంటల్లో వేసిన ఆయిల్ బాల్స్‌లోనినూనె బయటకు వచ్చి నీటిపై ఒక వలం ఏర్పడుతుంది. తద్వారా దోమలు మురుగునీటిపై వాలకుండా ఉంటాయి.నీటి లోపలి భాగంలో ఉన్న దోమలు పెట్టిన గుడ్లు, లార్వాలకుఆక్సిజన్ అందకపోవడంతో అవి మరణిస్తాయి.. దాంతో దోమలు నిల్వ నీటిలో స్థావరం ఏర్పర్చుకునే అవకాశం ఉండదు. గ్రామాల్లోపట్టణం లో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలి కావున రాబోయే సీజనల్ వ్యా దుల మీద వైద్య అధికారులు ద్రుష్టి పెట్టి ప్రజలను రోగాలు బారిన పడకుండా తగిన చూచనలు జాగ్రత్త లు ఇవ్వాలని ప్రజలు ప్రభుత్వం ని కోరుతున్నారు.

---

# గ్రామ పటం గీసేశారు

**(మొదటి పేజీ తరువాయి)**ఇటీవల కొన్ని విషయాలు తెలిశాయి. అందులో వాళ్లు గీసిచ్చిన ఈ గ్రామ పటం కూడా ఉన్నట్టు సమాచారం.

**గ్రామ పటం విశ్లేషణ**

వాళ్లు గీసీపెట్టుకున్న గ్రామ పటం ప్రకారం... వాళ్ల కాలేజీ ముందు కుడిపక్క, ఎడమపక్క స్మశానం ఉన్నట్టు చూపారు. కానీ అధికారికంగా అది చెరువుకు సంబంధించిన 1082 సర్వే నెంబరులోని స్థలం. కుడి పక్కన ఉన్న స్థలాన్నిమాత్రం బోయినపల్లివాళ్లు స్మశానంగా ఉపయోగించుకుంటున్నారు. అలా వాడుకోవడానికి వాళ్లు ఎన్ని అగచాట్లు పడుతున్నారో వాళ్లకు మాత్రమే తెలుసు. అదిదాటి కొంచెం ముందుకు రాగానే కుడిపక్క ఒక రోడ్డు, ఆ రోడ్డుచివర ఓ ప్రైవేటు హాస్టలు చూపించారు. ఫోర్‌లేన్‌కు, ఆ హాస్టల్ కు మధ్య దక్షిణంగా హైవే దాకా ఉన్న స్థలాన్ని ఏపీఐఐసీ స్థలంగా చూపించారు. ఇందులో 90% ఉండేది సర్వే నెంబర్ 1080లో ఉన్న చెరువు స్థలం. హైవే ఆనుకుని కాస్త మాత్రమే 1076 సర్వే నెంబర్లో ఉంది (సులభంగా అర్థం కావడానికి ఆ రోడ్డుకు సంబంధించిన అధికారిక మ్యాప్ కూడా ప్రచురిస్తున్నాం). ఇక ఎడమపక్క చూస్తే కాలేజీకి కాస్త దూరంగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ను దగ్గరకు లాక్కున్నారు. దగ్గరకు లాగినా, దూరంగా తోసినా అది కూడా 1080 సర్వే నెంబర్లో ఉండేదే!. సబ్ స్టేషన్ నుంచి కాస్త ముందుకు చూస్తే 1076 సర్వే నెంబర్లో ఉండాల్సిన ఎన్జీవో కాలనీని 1080లోకి కూడా లాగేశారు. అంతేనా ఆ కాలనీకి వేరే రోడ్డు లేనట్టు, ఈ రోడ్డే గతి అన్నట్లు చూపించారు. మొత్తంగా చూస్తే 1080, 1082 సర్వే నెంబర్లలోని స్థలాన్ని తలా ఇంత చూపి చెరువును సంక నాకించేశారు.

**రెండు ముక్కల్లో చెప్పాలంటే..!**

చెరువులో నుంచి యూనివర్సిటీకి ఉన్న ఫోర్ లేన్ రోడ్డుకు హైవే వద్దనున్న ముఖ ద్వారం 1076 ప్రభుత్వ భూమిలో ఉంది. ఇక అక్కడి నుంచి కాలేజి మెయిన్ గేట్ దాకా రోడ్డంతా చెరువు స్థలమైన 1080, 1082 సర్వే నెంబర్లలోనే ఉంది. అలాంటప్పుడు ఈ రోడ్డుకు అనుబంధంగా ఎన్ని ఉన్నా అక్రమ నిర్మాణాలే అవుతాయి కదా! ఈ చిన్న లాజిక్కును ఎలా మిస్సయ్యారు?.

# సాక్షాధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ జరిగింది

- దేశ స్కాంలలో ఏపీ లిక్కర్ స్కామ్ పెద్దది - త్వరలో రాష్ట్రంలో మరిన్ని అరెస్టులు జరుగుతాయి - టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దేశంలో బోఫోర్స్ స్కాం కంటే మద్యం స్కాం చాలా పెద్దదని,ఈ స్కాంలో పూర్తిస్థాయి ఆధారాలతో విచారణ అధికారులు ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం సమర్ధనీయమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఏపీలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 3500 కోట్లు మద్యం పాలసీలో అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు.ఇంత భారీ స్కాం దేశంలో మరెక్కడా జరగలేదని గుర్తు చేశారు.మద్యం స్కాంలో సాక్షాలను కోర్టుకు సమర్పించి,అందులో ప్రమేయం ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేస్తే వైసిపి నాయకులు గగోలు పెట్టడం సమంజసమేనా అని ప్రశ్నించారు.కోర్టుకు సమర్పించిన సాక్షాలు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో గూగుల్ టెకోవర్ ద్వారా సేకరించారని గుర్తు చేశారు.సాక్షాలు విచారణ అధికారులకు దొరక్కుండా ధ్వంసం చేసిన సాంకేతిక పరిజ్ఞానంతో నిపుణులు ద్వారా సేకరించి వాటిని కోర్టుకు సమర్పించడం జరిగిందన్నారు.దేశవ్యాప్తంగా డిజిటల్ పేమెంట్స్ ను ప్రోత్సహిస్తున్న సమయంలో,అదివద్దని నేరుగా నగదు లావాదేవీలు ద్వారానే మద్యం అమ్మకాలు నిర్వహించడమే ఈ స్కాంకు ఆధారమన్నారు.తద్వారా సేకరించిన నగదు మొత్తాన్ని డెనుల్లో దాచి పెట్టారని,అందులో ఒకటి తాడేపల్లిగూడెం,మిగిలినవి హైదరాబాదు,దుబాయిలో ఉన్నట్లు విచారణ అధికారులు గుర్తించారని తెలిపారు.పక్కా ఆధారాల తో దొరికిన అసలు కారకులైన మాజీ ముఖ్యమంత్రిని కూడ తొందర లోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంపీని అరెస్టు చేయడం తప్పిదమని గగ్గోలు పెడుతున్న వైసిపి నాయకులు ఆనాడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆనాడు అరెస్టు చేయడం అక్రమం కాదా అని పేర్కొన్నారు.అరెస్టు చేసి కనీసం చార్జెస్ వేయలేకుండా పోయారంటే కేవలం కక్షపూరిత రాజకీయాలకు తెర తీశారని నిప్పులు చెరిగారు. అయితే మద్యం స్కాంలో ఎక్కడ కక్షపూరిత రాజకీయాలు లేవని,మీరు చేసిన పాపాలే మీమెడకు చుట్టుకున్నాయని హితవు పలికారు.అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి కుటుంబం శాండ్,ల్యాండ్ మైన్,వైన్ లను చెడగొట్టిండం ద్వారా కోట్లకు పడగలెత్తారని విమర్శించారు.ఆనాటి ప్రభుత్వంలో విచ్చలవిడిగా దోపిడీకి తెరతీసి నేడు కేసుల్లో చిక్కుకున్నారని,వీటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నాం న్నారు.ఈ స్కాంలలో ప్రభుత్వం దారి మళ్ళిన డబ్బులు మొత్తం రికవరీ చేయడం జరుగుతుంద న్నారు.తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాటకొండ మధుబాబు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తమ కుమారుడు అరెస్టుపై కూటమి ప్రభుత్వాన్ని నిందించకుండా తప్పు చేయకుంటే ఎంపీ తప్పు చేయలేదని అయ్యప్పస్వామి ఆలయంలో కానీ కాణిపాకం,శ్రీశైలం,శ్రీ కాళహస్తిలో గాని ప్రమాణ చేస్తారా అని ప్రశ్నించారు.మీ వైపు తప్పు లేకుంటే తమ సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున, గండికోట గణేష్, శివకృష్ణ, గోపాల్, విద్యాసాగర్, రామాంజులు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** నగర పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సోమవారం భారతీయ అంబేద్కర్ సేన నాయకులు నగర పంచాయతీ కార్మికులకు సమ్మెకు మద్దతు తెలిపారు.అనంతరం బి.కొత్తకోట పట్టణంలో ర్యాలీ నిర్వహించి జ్యోతి చౌక్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుండానే చెత్తను ఎత్తేందుకు ప్రైవేటు వ్యక్తులతో జెసిబి ట్రాక్టర్లు తీసుకెళ్తుండడంతో మా సమస్యలు పరిష్కరించకుండా ట్రాక్టర్లు తీసుకువెళ్లకూడదని ట్రాక్టర్లకు అడ్డుగా కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు బి.కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి వి.శివకు మార్ మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కరించ కుండా మాకు రావలసిన ఈఎస్ఐ కార్డులు,ఈపీఎఫ్ కార్డులు,ఆవిడెంట్ కార్డులు. హెల్త్ అల్వేస్ 6000 లతో పాటు నాన్ పిహెచ్ వర్కర్ అయినటి వంటి వాటర్ మాన్ శ్రీకాంత్ ను కమిషనర్ డ్రైవరుగా సొంత పనులకు నిర్వహించుకోవడం తగదని ఎన్.శ్రీకాంత్ కేటాయించిన పనిలోనే కొనసాగిం చాలని అలాగే వాటర్ మాన్ శ్రీకాంత్ నిర్వహిస్తున్న స్థానంలో పిహెచ్సి వర్కర్ ఎస్.శ్రీనివాసులు ఇందిరమ్మ కాలనీ వాటర్ మాన్గా విధులు నిర్వహి స్తున్నారు,అలాగే వాటర్ మ్యాన్లకు పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు చెప్పులు,బట్టల సోపులు,డ్రైవర్ పోస్టు లేకపోయినా నలుగురు డ్రైవర్లు పీహెచ్ వర్కర్లనే వాడుతున్నారన్నని ఇద్దరు వర్కర్లని నెలకి రూ.10 వేల ఖాతాకి కాకుండా చేతికి ఇస్తూ మా పేరు లిస్టులో రాయండి,అంటే అద్దు ఈనెల రేపు నెల అంటూ కాలం గడుపుతున్నారనిపైన తెలి పిన విధంగా మా డిమాండ్ నెరవేర్చాలని లేకుంటే సమ్మె విరమించేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయ కులు సచిన్, సింగన్న, పలక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ లేని నాయకుల అవసరం లేదు

- అంతర్గత విబేధాలతో పార్టీని నాశనం చేయకండి - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి ఆగ్రహం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిర్ణయాలను తుంగలో తొక్కినందుకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన మాజీ వర్కింగ్ కమిటీ సభ్యురాలు సుంకర పద్మశ్రీపై మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.పార్టీ నిబంధనలు,క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, అలాంటి నేతలను కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశ స్వాతంత్ర్యం సాధన నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు ఎన్నో రంగాల్లో దేశానికి సేవలందించిన ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అజేయమైన పరంపర ఉందని రామకృష్ణ రెడ్డి గుర్తు చేశారు.అలాంటి పార్టీ అధిష్టానం గత ఎన్నికల సమయంలో వైయస్ షర్మిల రెడ్డిని ఏపీపీసీసీ అధ్యక్షురాలిగా నియమించినప్పటి నుంచి ఆ పార్టీ తిరిగి పునరుజ్జీవనం చెందుతోందని తెలిపారు. కానీ,కొంతమంది స్వార్థపరులు షర్మిల రెడ్డి నేతృత్వాన్ని ఓర్చుకోలేక,చీలికలు రేపే ప్రయ త్నంలో ఉన్నారని ఆయన ఆరోపించారు.ఇది పార్టీలో చిచ్చు సృష్టించే కుట్రలలో భాగమేనని, రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ వంటి నేతలుతీసుకున్ననిర్ణయాలనుసుంకర పద్మశ్రీ ధిక్కరిం చడంబాధాకరమన్నారు.వై.ఎస్రాజశేఖర్రెడ్డి పాల ననుప్రజలు మరవలేదని,ఆయన రాజ కీయ వారసు రాలిగాషర్మిలరెడ్డిరాష్ట్రంలోకాంగ్రెస్పార్టీ పునర్నిర్మా ణం కోసంశ్రమిస్తున్నారనీ,అలాంటి నాయ కురాలిపై బురద జల్లే ప్రయత్నాలు తగవని సింగం రామకృష్ణ రెడ్డివిమర్శించారు.సుంకర పద్మశ్రీతో పాటు గతంలో పార్టీకి ఏం సేవలూ చేయని కొందరు నాయకులు టికెట్లురాకపోవడంతో అక్కసుతో పార్టీకి హానికరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని,పార్టీనిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.షర్మిల రెడ్డి కాకుండా ఏపీలో ఎవరు ఉన్న పార్టీకి లాభం జరగదని ఆయన స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు, తప్పుడు కేసులతో వేధిస్తోందని ఆరోపణ


- వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి హరి



**కలికిరి మేజర్న్యూస్:** మూడుసార్లు రాజంపేట పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై ప్రజల చేత శభాష్ అనిపించు కున్న మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో ఇరికించి జైలుకు పంపడం దారుణమైన చర్య అని రాష్ట్ర వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి ఎస్టిడి హరి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఇలాంటి కేసులకు పెద్దిరెడ్డి కుటుంబం భయపడదని అన్నారు. భారతదేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో న్యాయ స్థానాలు అమలు అవుతున్నాయి తప్ప రెడ్బుక్కురాజ్యాం గముతో కాదని న్యాయస్థానాలు గమనించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడ వలసిందిగా ఆయన కోరారు. నిన్న రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర మిథున్ రెడ్డికి వేలాదిమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు ప్రతి ఒక్కరు ఆయనకు సంఘీభావం తెలియజేశారని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై పెడుతున్న తప్పుడు కేసులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో సీఎం చంద్రబాబు నాయుడుకి లోకేష్ కి బుద్ధి చెబుతారని అన్నారు. మిథున్ రెడ్డికి తప్పుడు కేసులునుండికోర్టులోన్యాయం జరుగు తుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, రాష్ట్రములో కూటమి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులను న్యాయస్థానాలు గమనించి "లా అండ్ ఆర్డర్" ను కాపాడి న్యాయాన్ని బ్రతికించవలసిందిగా ఆయన కోరారు.

## ఎంపి మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటికి వస్తారు

వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రాజంపేటపార్లమెంట్సభ్యులుపెద్దిరెడ్డి వెం కట మిథున్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యంలా బయటికి వస్తారని రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. సోమవారం రామిరెడ్డి ధ్వజారెడ్డి విలేకరులతో మాట్లా డుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం సరైన పద్ధతి కాదని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమని స్తున్నారని అన్నారు. ఎప్పటికైనా మిథున్ రెడ్డి నిజాయితీగానేకేసులునుండి బయటపడతా రని అన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో అత్యంత సన్నిహితంగా ఉన్న మిథున్ రెడ్డిని దుమ్మి కేసులుపెట్టిజైలుకు పంపడం సరైన విధానం కాదని అన్నారు. శాంతి స్వభావం కలిగిన మిథున్ రెడ్డిని జైలుకు పంపడం సబబు కాదని తీవ్రంగా ఖండిస్తున్నామని ధ్వజారెడ్డి విలేకరులతో అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ యువ నాయకుడు శివాజీ తండ్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు శాంతినగర్ నందు వైయస్సార్సిపి యువ నాయకులు సంటి శివాజీ తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకొనీ ఇంటికి రాగా స్వగృహానికి వెళ్లి పరామర్శించిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి%ు% నియోజకవర్గ ఇన్చార్జ్ %ు% మాజీ శాసనసభ్యులు కోరమట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, దమ్ము రఘు, కొరముట్ల శేఖర్, సిద్దయ్య, మౌల తదితరులు పాల్గొన్నారు.



# అన్నమాచార్య యూనివర్సిటీలో 'మైండ్ మేనేజ్‌మెంట్ ఫర్ బెట్టర్ ఫ్యూచర్'పై ప్రత్యేకసదస్సు

### అన్నమాచార్య రేడియో 89.6,రామకృష్ణ మఠం హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహణ




**రాజంపేట,మేజర్ న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేటలో ఫైనల్ ఇయర్ బీటెక్ విద్యార్థుల కోసం "మైండ్ మేనేజ్ మెంట్ ఫర్ బెట్టర్ ఫ్యూచర్" అనే అంశంపై ప్రత్యేక వ్యక్తిత్వ వికాస సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును అన్నమాచార్య కమ్యూనిటీ రేడియో స్టేషన్ 89.6 ఎఫ్ఎం మరియు రామకృష్ణ మఠం, హైదరాబాద్ సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రామకృష్ణ మఠం స్వామి బోధమయానందాజీ మహారాజ్ హాజరై విద్యార్థులకు చైతన్యాన్ని అందించారు. "మనస్సునిబద్ధతతో నడిపితే జీవిత విజయం సాధ్యమవుతుంది. జ్ఞానం,నియంత్రణ, ధ్యానం జీవితాన్ని గెలవడానికి మార్గం చూపుతాయి" అంటూ ఆయన స్పష్టంగా వివరించారు. విద్యార్థులు జీవిత పరిపక్వతకు, లక్ష్య సాధనకు మైండ్ మేనేజ్‌మెంట్ ఎంత అవసరమో ఆకర్షణీయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. సాయి బాబా రెడ్డి , వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలా విలువ ఆధారిత, ఆధ్యాత్మికతతో కూడిన వ్యక్తిత్వ వికాస సదస్సులు విద్యార్థుల జీవితాల్లో కీలకంగా మారతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.ఎం.వి. నారాయణ , మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి అద్భుతమైన భవిష్యత్తును కలిగి ఉండాలంటే ముందు మనస్సును క్రమబద్ధీకరించుకోవాలి. మనసును ఎవరైతే సమర్థంగా నిర్వహిస్తారో వారు జీవితంలో విజేతలవుతారు అని పేర్కొన్నారు. ఆలుమ్ని కోఆర్డినేటర్, అన్నమాచార్య రేడియో 89.6 స్టేషన్ డైరెక్టర్ డా. కాశిగారి ప్రసాద్ స్వామి బోధమయానందాజీకి ధన్యవాదాలుతెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై, ప్రశ్నల ద్వారా చురుకుగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా చేసారు.



# బంగారు కుటుంబ అర్హత ప్రమాణాలపై గ్రామసభ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ భవనాసి నాగరాణి అధ్యక్షతన బంగారు కుటుంబ పథకంపై గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాణి సోమవారం గ్రామ సచివాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బంగారు కుటుంబం పై అవగాహన కల్పించేందుకు గ్రామసభ ఏర్పాటు చేశామని గ్రామస్థాయి సర్వే,, 4 సర్వే ఆధారంగా అర్హతలు, అనర్హతలు పై ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వబడు తుందని తెలిపారు గ్రామంలో సీసీ రోడ్లపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుమేరకునిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు మంజులు చేయక సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరగలేదని గ్రామంలో సీసీ రోడ్ల పనులకు కృషి చేస్తామని బంగారు కుటుంబ పథకంపై అర్హులు ఉన్నవారు సచివాలయంలో సంప్రదించాలనితెలిపారుఈకార్యక్రమంలో పంచాయతీకార్యదర్శిదాసరిరత్నకుమార్, వీఆర్ఓ కేశవులు,సర్పంచ్‌ప్రతినిధి ఓబుల య్య, ఉప సర్పంచ్ హిదాయత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి సిబ్బంది జనసేన పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇంటింటికి కొలాయి జల జీవన్ మిషన్‌తో సాకారం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోపిదిన్ని , కొటాల పంచాయతీలలో ఇంటింటికి తాగునీరు పథకాన్ని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి ప్రారంభిస్తున్నట్లు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైకాపా పాలనలో జల జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం కాగా నేటి కూటమి ప్రభుత్వం నిరుపేద గ్రామాలలో తాగునీరు ఇంటింటికి కొలాయి ఏర్పాటు చేసిన ఘనత దక్కించుకున్నట్లు చెప్పారు. గోపి దిన్నె పంచాయతీలో రూ 9.85 లక్షలు, కొటాల లో రూ 9.85 లక్షలతో తాగునీటి బోరు పైపులైను, ఇంటింటికి కులాయి ఏర్పాటు జరిగిందని ఈ కార్యక్రమాన్ని జయచంద్ర రెడ్డి ప్రారంభించడం హర్షణీయమని, అదే విధంగా బల్లాపురంపల్లెలో సూపరిపాలనకు తొలి అడుగు ఇంటింటా టిడిపి కార్యక్రమాన్ని మండలంలోని టిడిపి శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించండి

### పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని సత్వరం న్యాయం చేస్తామన్నారు.

దివ్యాంగుడి వద్దకు ఎస్పీ : పెద్దమండెం మండలం కలిచర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీమలచెరువు గంగాధర్ నడవలేని పరిస్థితిలో తనసమస్యను చెప్పుకునేందుకు జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయంతెలుసుకున్నఎస్పీఅతనివద్దకేవెళ్లిసమస్య విన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో అతని సమస్యను పరిష్కరించాలని, ములకలచెరువు సిఐని ఆదేశించారు.



# ఉర్దూ పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖా మంత్రి ఎన్ ఎం డి ఫారూఖ్‌కు రూటా వినతి

**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** ఉర్దూపాఠశాలలసమస్యలు పరిష్కరించాలనిరాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖా మంత్రి ఎన్ ఎం డి ఫారూఖ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు రూటా రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్ విన్నవించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా నివాసానికి విచ్చేసిన మంత్రి ని రూటా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్‌సిలో ఎస్‌సి. .ఎస్.టి. బి.సి కేటగిరీలకు రిజర్వ్ చేసిన ఉర్దూ టీచర్ పోస్టులను డీరిజర్వ్ చేయాలని కోరారు. డిఎస్‌సి. ద్వారా పోస్టులుభర్తీ అయ్యే వరకువిద్యా బోధన కుంటు పడకుండాఉర్దూ పాఠశాలల్లోవిద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. అలాగే చంద్రన్న నవీన మదరసా కార్యక్రమంలోభాగంగామదరసాలలో ఆధునికవిద్యాబోధనకుటీచర్లను నియమిం చాలని కోరారు. పలువురుఉరూ ్దఉ పాధ్యాయులు, మైనారిటీనాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రిపై అనుచిత వాక్యాలు సమంజసం కాదు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి తెలిపారు. సోమవారం సంబేపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసం చేశారని పార్టీని వీడి వైసీపీలోకి వెళ్లావు శ్రీకాంత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశావు ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండి రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసి ఉంటే చంద్రబాబు నాయుడు నీకు న్యాయం చేసేవారు. అలా కాకుండా జగన్ పై ప్రేమతో తెలుగుదేశం పార్టీపై అక్కస్సుతో అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు.



శ్రీకాంత్ రెడ్డి ట్రాప్ లో పడి మాట్లాడుతున్నావ్ మాతో సేవలు చేయించుకుని గెలిచిన తర్వాత మమ్మల్ని పాతాళానికి తొక్కిన విషయాన్ని మర్చిపోయావా రేపు నీ పరిస్థితి కూడా అదే అవుతుంది మేలుకొని అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి సింగిల్ విండో పర్సన్ కునాసి సుబ్బరాజు యాదవ్, మల్లు విష్ణు వర్ధన్ రెడ్డి ,దుద్యాల కోటి రెడ్డి, ఎంపీటీసీ రామరాజు, రెడ్డిమల్లు భాస్కర్ రెడ్డి,నూరు ఎకరాలు రంగారెడ్డి, ధర్మారెడ్డి, ఉప సర్పంచ్ హేమంత్ కుమార్ ,ఖాదర్ బాషా,కలకడ భాస్కర్ రెడ్డి. రామచంద్రారెడ్డి, నాగార్జునరెడ్డి,హరి తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్ ప్రారంభోత్సం చేసిన ఇంచార్జ్ చైర్మన్ ముక్కా ఎమ్మెల్యే శ్రీధర్





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం స్థానిక ఒంటెల సిద్దయ్య కాంప్లెక్స్ వద్ద 26 లక్షలతో భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్ ప్రారంభోత్స చేసిన ఇంచార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వే కోడూరులో అభివృద్ధి జోరు – ముక్కా రూపానంద, అరవ శ్రీధర్ చేతుల మీదుగా ఒంటెల సిద్దయ్య కాంప్లెక్స్ వద్ద 26 లక్షలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభం.డ్రైనేజ్‌రోడ్డు పనులకు నూతన ఊతం కూటమి పాలనలో రైల్వే కోడూరులో వేగవంతమైన అభివృద్ధి. రైల్వే కోడూరు పట్టణం లోని భూగర్భ డ్రైనేజ్ మరియు రోడ్డుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హాజరై రిబ్బన్ కట్ చేసి రోడ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ నాపై విశ్వాసం పెట్టిన కోడూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత 20 సంవత్సరాలలో జరగని అభివృద్ధి, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఒక్క సంవత్సరం కాలంలో సాధ్యమవుతోంది. ఇప్పటికే రైల్వే కోడూరులో రూ.60 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. ఇకపై రూ.13 కోట్లతో డ్రైనేజ్ పనుల కోసం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాము, అవి త్వరలో ప్రారంభమవుతాయి. వీటితో పాటుగా మరిన్నిసంక్షేమఅభివృద్ధికార్యక్రమాలకుప్రణాళికలు రూ



పొందుతున్నాయి. కూటమి ప్రభుత్వము ఆధ్వర్యంలో రైల్వే కోడూర్ అభివృద్ధి దిశగా మరింత ముందుకు వెళుతుంది అని తెలిపారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపవన్‌కళ్యాణ్‌నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో పయని స్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నేతలు నిబద్ధతతో కృషి చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ మార్గ దర్శనంలో రైల్వే కోడూరులో మరిన్ని అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు , పార్టీ కార్యకర్తలు, స్థానిక పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగూర్ వలిని ఘనంగా సన్మానించిన కూటమి నాయకులు

– భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని అకాంక్ష

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి 1,2వ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ డిపోల గౌరవ అధ్యక్షులు నాగూర్ వలిని సోమవారం తెలుగుదేశం జనసేన మరియు బిజెపి పార్టీల నాయకులు దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి,అభినందనలు తెలిపారు.సోమవారం స్థానిక కమ్మ వీధి నందు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ రాందాస్ చౌదరి,తంబళ్లపల్లె టిడిపి పరిశీలకులు మల్లికార్జున నాయుడు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మెన్ జంగాల శివరామ్,జనసేన చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర,తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉమేష్ బోనాల,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,అమర బండి,బీజేపీయువనాయకులు శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు మాట్లాడుతూ కష్టపడే వారికి ఏ పార్టీలోనైనా గుర్తింపు,గౌరవం ఉంటుందనడానికి నాగూర్ వలి సేవలే నిదర్శనమని కితాబునిచ్చారు. జిల్లా రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి



మదనపల్లి ఆర్టీసీ డిపోల ఉద్యోగులు,కార్మికుల సమస్యలు తీసుకెళ్ళి వాటిని పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు.తాము సైతం నాగూర్ వలికి ఎల్లపుడు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.భవిష్యత్తులోమరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కూటమి పార్టీలకార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కును బురకాయలకోట పంచాయతీ మార్కేరివారిపల్లికి చెందిన జి రెడ్డప్ప రెడ్డికి రూ 1,31,490 చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి అందనంత మన తంబళ్లపల్లె నియోజకవర్గనికి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చిన ప్రకారం ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, తరుగు శివారెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు చేస్తే కఠిన చర్యలు

రాయచోటి టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనుమల ఖాదర్ వలి

**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డిప్రతిపక్షపాత్రపోషించాలిగానివ్యక్తిగత దూషనలు చేయకూడదని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి పేర్కొన్నారు. సోమవారం నాడుతనకార్యాలయంలోవిలేకరులతో మాట్లాడుతూ గతంలో జగన్ మోహన్ రెడ్డి టీం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, కుటుంబ సభ్యులను వ్యక్తి గతంగా దుషించి ఆంధ్రప్రదేశ్‌లో మీ వైఎస్ ఆర్సిపి అడ్రెస్స్ గలంతు అయిందన్నారు.రమేష్‌రెడ్డి జగన్ మోహన్ రెడ్డి మెప్పుకోసం మంత్రి మండ పల్లి రాంప్రసాద్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్య లు చేయడం సరికాదని హితవు పలికినారు. గతంలో ఒక్కసారి ఎంపీగా, నాలుగు సార్లు టిడిపి పార్టీ టికెట్ ఇచ్చి ఇచ్చినది మర్చిపోయావు అని గుర్తు చేశారు. ఒక్కసారి టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారిపోతారా అలా అయితే రాయచోటిలో టీడీపీ పాలకొండ్రా యుడికి టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారలేదు కదా అని గుర్తు చేశారు. రమేష్ రెడ్డి వారం కిందట ఒక మీటింగ్ లో శ్రీకాంత్ రెడ్డిని మంచి మెజారిటీ తోగెలిపించాలని చెప్పారు,అయితే సుబ్రహ్మణ్యంకు టికెట్ ఇవ్వరని మీరే ఒప్పుకుం టున్నారా అని ప్రశ్నించారు. మీ పక్కన శ్రీకాంత్ రెడ్డి అనే గుంట నక్క కాసుకొని కూర్చొని ఉంది మిమ్మల్ని సుగవాసి సుబ్రహ్మణ్యంను కాడి ఎద్దులాగా వాడుకొనే



ప్రయత్నం జరుగుతుంది గుర్తు తెచ్చుకో అని రమేష్ రెడ్డికి సూచించారు. సొంత అన్న,తమ్ముడిని కుటంబసభ్యులకు గాలికి వదిలేసినా వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు. అటు వంటి వ్యక్తి వైస్సార్సీపీ కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేస్తారు తెలుసుకోవాలన్నారు. ఒక్కో గ్రామానికి, ఒక్కో వార్డుకు పది మందిని వాడుకొని వారిలో ఒకరికి ఒకరిని కలవకుండా వాళ్ళ మధ్య విభేదాలు సృష్టించి వాడుకొనే వెక్తిత్వం శ్రీకాంత్ రెడ్డిదిఅన్నారు. ఐదు సంవత్సరాలుమీఅధ్యక్షుతనభారీదోపిడీ జరిగిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారగానే మీలాగా మేము దోపిడీ చేస్తున్నాము అనిమీరు భ్రమలో ఉన్నారన్నారు. ఇక రౌడీయిజం విషయానికి వస్తే గతంలో మున్సిపల్ ఎలక్షన్‌లో శ్రీకాంత్ రెడ్డి 34 వార్డులకు నామినేషన్ లు వేయడానికి టీడీపీ నాయకులు వస్తే వాళ్లను కొట్టి తరిమెసినారు గుర్తు ఉందా అని ప్రశ్నించారు. 3 వార్డులకు ఎలక్షన్ జరిగితే నేను, నా భార్య, మా అమ్మ పోటీ చేసినారు ఎలక్షన్ రోజు ఆడవాళ్లు అని కూడా చూడకుండా వాళ్ళను ఏడిపించి కింద కూర్చోపెట్టి ఎన్నో అవమానాలు చేశారు మర్చి పోయారాఅని గుర్తు చేశారు. భవిష్యత్ ల శ్రీకాంత్ రెడ్డిని వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొట్టెచలపతి,రాజంపేట పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బీఎంక్ రషీద్, మాజీ కౌన్సిలర్ పాలకొండ రాయుడు, మాజీ కౌన్సిలర్ జిల్లాన్ బాషా, మాజీ సర్పంచ్, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ జూల్ఫేకీర్ తదితరులు పాల్గొన్నారు.

## మరమత్తులు కారణంగా విద్యుత్ కట్

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** 33/11 కేవీ మన్నూరు ఫీడర్ నందు చెట్లు కొట్టు కారక్రమం మరియు మరమత్తులు చేయదలిచాము కనుక ఎర్రబల్లి, సాయి నగర్, రాజు నగర్, మున్నూరు, మునక్కాయలపల్లి మరియు వీటి పరిసర ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 07.00 నుంచి 10.00 గంటల వరకులి నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా కోరడం అయినది అని విద్యుత్ శాఖ అధికారి ఏఈ వి. శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఒంటిమిట్ట మండల ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన అక్కి లక్ష్మీదేవి

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా కడప ఒంటిమిట్ట మండల పరిషత్‌కార్యాలయంలోజూలై21 సోమవారం నాడు మూడు నెలలు సెలవులు ఉండిమళ్లీయధావిధిగాఅక్కిలక్ష్మీదేవిఒంటిమిట్ట మండల ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించారు.ఒంటిమిట్టఎంపీడీవో. జెట్టి సుజాత ఈఓపిఆర్‌డి. ప్రసాద్. ఎంపీపీగాబాధ్యతలు తీసుకున్న అక్కి లక్ష్మీదేవికి అభినందనలు తెలియజేశారు.



# మానవతా సుండుపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నేటి ఉదయం మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లె నందు నిర్వహించబడినది సుండుపల్లి మానవతా అధ్యక్షులుగా లక్ష్మయ్య నాయుడు, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శిగా అమృనాయక్, ఆర్థిక కార్యదర్శిగా నరసింహులు, సంయుక్త కార్యదర్శిగా ఉస్మాన్ భాషా, ఈసీ అవేర్నెస్ సురేష్ ఆచారి, ఈసీ ఆరోగ్య నటేష్ కుమార్, ఈసీ విద్య శంకర్ నాయక్, ఈసీ అత్యవసర వెంకటేష్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కడప జిల్లా మానవతా అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, కార్యదర్శి రామా నాయుడు ఆర్థిక కార్యదర్శి హరికుమార్ రాయచోటి మానవతా చైర్మన్ శివగంగ రెడ్డి, రాయచోటి మానవతా కన్వీనర్ బాబు రెడ్డి, మరియు సుండుపల్లి మానవతా సభ్యులందరూ పాల్గొన్నారు. ప్రస్తుత కార్యవర్గ సభ్యులతో పాటు మిగిలిన అందరూ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మానవతా సంస్థ సుండుపల్లి డైరెక్టర్ రవీంద్రారెడ్డి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆయన 5000 రూపాయల విరాళాన్ని మానవతా సంస్థకు ప్రకటించారు. ఈ నిధులతో సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్ రిపేరుకు ఉపయోగిస్తామని తెలియజేశారు.

# విద్యార్థులకు కంప్యూటర్ వితరణ



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని నల్లతిమాయ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల కోరిక మేరకు శ్రీ కుప్పాల రామకృష్ణయ్య రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ , ఎగువ రెడ్డిపల్లి, పుల్లంపేట మండలానికి చెందినవారు పాఠశాలకు సోమవారం కంప్యూటర్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం అందరికీ అవసరమని ఇది విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ ని ఉపాధ్యాయ విద్యార్థుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం. బి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులుచంద్రశేఖర్,రఘుప్రసాద్ ,నిత్య పూజయ్య, సాహెబ్ జాన్ ,సుభాయతుల్లా మరియు అయేషా పర్వీన్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లికి బోనాల సలవ

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని చెన్నం శెట్టిపల్లి వద్ద వెలసి ఉన్న ఎల్లమ్మ తల్లికి గ్రామస్తులు బోనాల సలవ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కుండలో పానకము పెరుగన్నంతోపాటు అమ్మవారికి సలవ పదార్థాలు వండి మూతలు పసుపు కుంకుమ పూలు దీపాలు వెలిగించి ఊర్లో గ్రామోత్సవంనిర్వహించి అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి అక్కడ బోనాలు ఏర్పాటుచేసిఅమ్మవారికిసమర్పించారు. ఈసందర్భంగాఅమ్మవారికి ప్రత్యేకం గాఅలంకరించిప్రత్యేకపూజలుఅభిషేకంలోనిర్వహించారు. ఈ కార్యక్రమాలకు గ్రామంలోనిమహిళలుపెద్దఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# ఎంపీ మిధున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన సుండపల్లి వైకాపా నాయకులు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :**
సుండుపల్లి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు మండల కన్వీనర్ రామ స్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్, వైయస్సార్ పీసి నాయకులు బెల్లం సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, అక్రమంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని అరెస్టు చేశారని అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా చిన్నాభిన్నం అయ్యాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా లోకేష్ నాయకత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోం దని, ఉన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డినిఅక్రమంగాఅన్యాయంగామద్యం కుంభకోణం కేసులో కుట్రపూరితంగా చంద్రబాబు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ ముగ్గురు కలిసి అక్రమ కేసు నమో దు చేసి అరెస్టు చేశారని తెలిపారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కోలేక ఈ విధంగా లిక్కర్ దొంగ కేసులు నమోదు చేసి రాజకీయంగా దెబ్బ కొట్టాలని కూటమి ప్రభుత్వం ,చంద్రబాబు లోకేష్ ,పవన్ కళ్యాణ్ కుట్ర పన్నారని అన్నారు. ఇలాంటి దొంగ కేసులు ఎన్ని పెట్టిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి భయపడే వ్యక్తి కాదని, అనునిత్యం ప్రజా సేవలో ఉండే నాయకుడని అలాంటి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కడిగిన ఆణిముత్యంల బయట వస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసి అక్రమ కేసులు బనాయించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు నారా చంద్రబాబు కి ఓట్లు వేసి అధికారాన్ని అందిస్తే, ఆ అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపే కార్యక్రమాలను ముఖ్య మంత్రి చంద్రబాబు చేస్తున్నారని అన్నారు, రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటన్నిటిని పక్కన పెట్టి, అనుక్షణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైనఅక్రమ కేసులు వేధింపులు దౌర్జన్యాలు దాడులే లక్ష్యంగాచంద్రబాబుపరిపాలన కొనసాగి స్తున్నారని అన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ,భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టి పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర నాయక్ చౌహాన్. సురేష్.ఎక్స్ ఎంపీటీసీ మధుసూదన్ నాయుడు. బాబు రెడ్డి. రఫిక్. అబ్దుల్లా. సల్మాన్. మాజీ ఎంపీటీసీ చంద్రనాయక్. రామకృష్ణారెడ్డి. ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశిం చారు.రాయచోటికలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరి ష్కారంపైనేరుగాపర్యవేక్షణచేయడం జరుగు తోంద న్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరి శీలిస్తుందని,కాబట్టిఅధికారులందరూ ప్రాధాన్యత గా ఫిర్యాదులను నూరుశాతం పరిష్కరిం చాల న్నారు. ఇప్పటికే పెండి oగ్లో ఉన్న బియాండ్ ఎస్-ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించా లన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారులవద్దకువస్తారని,వారిసమస్యను సావధా నంగా వినాలన్నారు. సమస్య ఏమిటి,దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహనఉండాలని,చిత్తశుద్ధితోప్రజల సమస్యల ను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్‌పేర్కొ న్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
అర్జీదారులకుస్నాక్స్,వాటర్‌బాటిల్, టీ సౌకర్యాలను కల్పించినజిల్లాకలెక్టర్: ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పిం చారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగిం చుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్ కుక్కలు

### అధికారులారా స్కూల్ పిల్లలను రక్షించండి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** పట్టణాల నుంచి పల్లెల వరకు వీధి కుక్కల దాడులు స్కూల్ పిల్లలను ఒంటరిగా వచ్చిన ప్రజలను కుక్కలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏ ప్రాంతం లోనైనా ఒంటరిగా పిల్లలు, మహిళలు వెంట పరు గులు తీస్తున్నాయని కొంతమంది స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కుక్కలకు భయపడి పిల్లలను స్కూలు పంపాలంటే చాలా భయంగా ఉందని కొంతమంది తల్లిదండ్రులు, అదేవిధంగా అనంతరాజుపేట పంచాయతీలో నారాయణరాజు పోడు నుండి రామయ్య పాలెం స్కూలుకు వెళ్లే సమయంలో గుండా లేరు ప్రాంతంలో ఉన్న కుక్కలు గుంపులుగా చేరి స్కూల్ పిల్లలను మహి ళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని కొంత మందిఆవేదనవెలిబుచ్చారు. అదేవిధంగా పట్టణాల్లో కూడా పిల్లల వెంట కుక్కలు గుంపులుగా చేరి స్కూల్ పిల్లలను కాటు వేసేదానికి తరుముతున్నా యని, కొంతమంది పిల్లలు వాటికి చిక్కి గాయాల పాలవుతున్నారని నియోజకవర్గంలో కొంతమంది తల్లిదండ్రులు స్కూల్ పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. తల్లిదండ్రుల బాధను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు, పంచాయతీ అధికారులు వీధుల్లో ఉండే కుక్కలను నియంత్రిం పజేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



# మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ కోడూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వైస్సార్సీపీ కార్యకర్తలతో కలిసి వినతి పత్రం సమర్పించిన వైఎస్ ఆర్సిపి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీలో అక్రమ అరెస్టుల పరంపర కొనసాగుతోంది, లేని లిక్కర్ కేసును బనాయించి వైయస్ఆర్‌సీపీని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోంది. వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది. మూడుసార్లు పార్లమెంటు సభ్యులుగా, ప్రతి ఒక్కరిని అన్నా అని పలకరించే సౌమ్యుడుగా, ఎంతో పేరుగాంచిన పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి ని అరెస్టు చేయడం దారుణమైన చర్యని ఇవాళ చంద్రబాబు ఏరికోరి, ఎంచుకుని నియమించుకున్న అధికారులతో కూడిన సిట్ .. కొంతమంది డిస్టలరీలు తమకు ఎక్కువగా ఆర్డర్స్ రాలేదని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రధానమైన లిక్కర్ బ్రాండ్స్ కాకుండా ఇతర బ్రాండ్లకు ఆర్డర్లు ఇచ్చారు అది తప్పు అని ఫిర్యాదు చేశారు. 2024 ఆగష్టు 26వ తేదీన టీడీపీ సానుభూతిపరుడు.. లిక్కర్ పాలసీ వల్ల అక్రమాలు జరిగాయని రెవెన్యూ సెక్రటరీకి ఫిర్యాదు చేశాడు. ఆయన విచారణకు ఆదేశిస్తే... లిక్కర్ పాలసీలో అక్రమాలు జరిగాయని విచారణ కమిటీ పొందుపరుస్తే.. వాటిని ఆధారంగా చేసుకుని సుమారు నెల రోజుల వ్యవధిలో సెప్టెంబరు 24వ తేదీన అదే రెవెన్యూ సెక్రటరీ సీఐడీకి లిఖిత పూర్వతంగా ఫిర్యాదు చేశారు. ఇక్కడే ఇదంతా ఫ్యాబ్రికేటెడ్ అని మనకు అర్ధం అవుతుంది. కేవలం 28 రోజుల్లో ఒక స్టోరీని మసాలా వేసి దట్టించి వండి... ఒక ప్రణాళిక ప్రకారం ఫిర్యాదు చేయించి, విచారణ కమిటీ వేసి... రెవెన్యూ సెక్రటరీ సిఐడికి ఫిర్యాదు చేశారు. 2019-24లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మద్యపాన నియంత్రణ లక్ష్యంగా పనిచేసింది. ప్రభుత్వ ఆదాయం తగ్గిపోకుండా.. అమ్మకాలు, వినియోగాన్ని తగ్గించాలన్నది లక్ష్యం. అందుకోసం 4300 లిక్కర్ షాపులుంటే వాటిని 2900 కు తగ్గించాం. పర్మిట్ రూములను రద్దు చేశాం. బెల్టు షాపులు పూర్తిగా ఎత్తివేశాం. మద్యం సేకరణ కూడా ఏపీఎస్ బీ సీఎల్ డిమాండ్ ను బట్టి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ వతలూరు సాయికిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులు రెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు, భరత్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, విజయ్ కుమార్ రెడ్డి, సర్పంచులు గంగరాజు, హరికృష్ణ రెడ్డి,సుబ్రహ్మణ్యంరాజు,ప్రభాకర్,మాజీమార్కెట్‌యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,ఎంపీటీసీలు బండారు మల్లికార్జున,ఇనమాల మహేష్,నందా బాల, దమ్మ రఘు, కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.



# అత్యధిక వేతనంకు ఎంపికైన శ్రీ సాయి(అటానమస్) విద్యార్థి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీసాయిఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో ఘనత సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎం. టెక్ చదువుతున్న ఎస్. మహమ్మద్ అఫ్జల్, ప్రఖ్యాత ఫెడరల్ బ్యాంక్ (ఇంటర్నేషనల్) సంస్థ నిర్వహించిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరచి, ఐటీ ఆఫీసర్గా ఉద్యోగానికి ఎంపికయ్యాడని,ఈ ఉద్యోగానికి రూ. 12.54 లక్షల వార్షిక వేతనం అందు తుందని వివరించారు. దీనిపై డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి స్పందిస్తూ "ఇది మా కళాశాల విద్యార్థులసత్తాను చాటే మరో మైలురాయిగా అభివర్ణిస్తూ, అఫ్జల్ ఎంతో కృషితో, నైపుణ్యాలతో, ఎంపిక ప్రక్రియలో పాల్గొని



ఈ విజయాన్ని సాధించాడని తెలియజేశారు. ఫెడరల్ బ్యాంక్ నిర్వహి ంచిన టెక్నికల్, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ వంటి అనేక దశలను విజయవంతంగా అధిగమించి ఈ అవకాశాన్ని అందిపుచ్చు కున్నాడు" అని పేర్కొన్నారు.అతని ఈ విజ యానికి కళాశాల నిర్వహణ,ఉపాధ్యాయులసూచనలు, ప్రోత్సాహమే ప్రధాన కారణమని, ప్రతి విద్యార్థికి అర్హతను పెంచేలా మౌలిక సదుపాయాలు, అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేవలం సిలబస్ నెరవేర్చడమే కాకుండా విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో కళాశాల ముందుకు సాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ,వైస్‌ప్రిన్సిపాల్‌డా. వి. వెంకటరమణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శుభహాన్, ఇతర విభాగాల అధిపతులు, అధ్యాపకులుమహమ్మద్‌అఫ్జల్‌ను హృదయ పూర్వకంగా అభినందించారు.ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, అంతర్జాతీయ స్థాయిలో తమ కళాశాల పేరు మళ్లీ వినిపించేందుకు ఇది ఒక శుభపరిణామమని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రతిపక్షం గొంతు అణచివేసే కుట్రలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

– మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం – మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి అణచివేత పాలన సాగుతోందని,సిఎం చంద్రబాబునాయుడు అక్రమ కేసులతో వైసిపి వారిని వేధింపులకు గురిచేస్తూ మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని దీనిని ఖండిస్తున్నామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.ఆదివారం రాత్రి రాయచోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డిని అరెస్టు చేసి మదనపల్లె తాలూకా పోలీసు స్టేషనుకు తరలించడం జరిగింది.ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తాలూకా స్టేషను వద్దకు చేరుకుని రమేష్ రెడ్డిని పరామర్శించారు.అనంతరం నిస్సార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా అనగదొక్కాలని ప్రభుత్వంఅరెస్టులుచేస్తోందనివిమర్శలుగుప్పించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగామాట్లాడిన,పాలన వ్యతిరేకించిన ఎమర్జెన్సీని తలపించేలా అరెస్టులు చేసి,గొంతు నొక్కే పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్



రాజ్యాంగాన్నిపక్కనబెట్టిరెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంద న్నారు.లిక్కర్ పాలసీలోఎంపీకిసంబంధంలేకున్నామిథున్‌రెడ్డినిఅరెస్టు చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీం అస్లాంమునిసిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి,దండు శేఖర్ రెడ్డి,గువ్వల నాగరాజ రెడ్డి,నాగమణి,చిప్పిలిమల్లికార్జునరెడ్డి,యువనాయకుడుపవన్ తేజ,కొత్త పల్లె మహేష్ బాబు అధికసంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 9 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా బాలపల్లి ఫారెస్ట్ రేంజ్ లో 9మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 16 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలోడీఎస్పీజి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ ఐ కె. కృపానందకు చెందిన ఏఆర్ ఎస్ఐ ఎన్. బాలచెన్నయ్య టీమ్ స్థానిక ఎఫ్బీఓ సుబ్బలక్ష్మి కలసి దేశెట్టిపల్లి ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేస్తూ బాలపల్లి అటవీప్రాంతం చేరుకున్నారు. అక్కడ కొందరు వ్యక్తులు రెండు కార్లతో కనిపించారు. వారిని టాస్క్ ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టగా పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు 9మందిని పట్టుకోగలిగారు. వారిని నంద్యాల, అన్నమయ్య జిల్లాలు, కర్నాటక కు చెందిన వారిగా గుర్తించారు. వాహనంలో లోడ్ చేసిన 16ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా డీఎస్పీలు వీ. శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అరెస్టు అక్రమం

– నాయకుడు మార్గదర్శకంగా నిలవాలి

– రాయచోటి నియోజక వర్గాన్ని ప్రశాంతంగా ఉండనివ్వండి

– వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయభాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పై దాడికి ప్రయత్నించి తప్పుడు కేసు పెట్టడం ఆమానుషం అని వైయస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరూ రాజకీయ విమర్శలు చేసుకోవడం సహజం కానీ రాజకీయ విమర్శలను కూడా వ్యక్తిగతంగా తీసుకొని ఒకరిపై ఒకరు దాడులకు తెగబడడం నిజంగా ఇది సభ్య సమాజానికి మనం ఇవ్వబోతున్న మెసేజ్ ఏమిటన్నారు. 2009 నుంచి రాయచోటి నియోజకవర్గం చాలా ప్రశాంతంగా కొనసాగిందికానీ 2024 తర్వాత మళ్లీ రాయచోటి పాత రోజులు గుర్తుకు వచ్చేలా ఈరోజు రాజకీయ మనుగడ సాగుతున్నదన్నారు. నాయకుడంటే ప్రత్యర్థం మీద గెలవడం కట్టెలు పట్టుకొని దాడి చేసి గెలవడం కాదన్నారు. రాయచోటి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపించి ప్రజల మనసులు గెలవడంకానీ ఈరోజు రాజకీయంగా మనమిందా ఎన్నో విమర్శలు వస్తుంటాయి. వాటన్నింటి కూడా అభివృద్ధిలో చూపించి ముందుకు నడిచే వాడే నాయకుడన్నారు. కానీ ఒక చిన్న మాటను కూడా వ్యక్తిగతంగా తీసుకొని ముందుకు సాగాలని చూస్తున్నారన్నారు.నాయకులుమిమ్మల్ని నమ్మకొని ఉన్న కార్యకర్తలు ఈ రౌడీయిజం రంగు పూసు కుం టేవాళ్ళ జీవితాలు వాళ్ళ కుటుంబాలు చిన్నా భిన్నమై పోతాయన్నారు. రాయచోటినియోజ కవర్గన్నీ అన్ని రంగాలలో అభివృద్ధిలో నడిపించి ప్రజల మనసులు గెలిచాలితప్పరాజులమాదిరికత్తులు పట్టుకొని యుద్ధాలు చేసి ఒకరిని పడగొట్టి గెలవాలనుకోవడం కాదు రాజకీయమంటే. ప్రజలు మనసు గెలవడమే నిజమైన రాజకీయ గెలుపు.అదే నిజమైన నాయకుడి లక్షణం. కానీ రాయచోటి ను చూస్తుంటే. మిమ్మల్ని నమ్ముకుని ఉన్న చిన్నచిన్న కార్యకర్తలకు భయమేస్తుంది ఎటు పోతున్నాము ఎలా పోతున్నము ఈ రాజకీయ పద్మవ్యూహములో ఏమిటిమనపరిస్థితిఅని కార్యకర్తల మనసులు చెల్లించి పోతున్నాయి. రాయ చోటిని ప్రశాంతంగా అందరం కలిసి మెలిసి జీవించేలా ఉండాలి నాయకుడు అన్నవాడు. ప్రశాంతతో కూడిన అడుగులు వేయిం చాలి. ఇకనైనా వ్యక్తిగతంగాతీసుకోకుండా రాయ చోటిని అభివృద్ధిపథంలోముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాం.ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు.కౌన్సిలర్‌సుగావాసి ఈశ్వర్ ప్రసాద్. బుజ్జిబాబు. వైఎస్ఆర్సిపి నాయకులు అనిల్. సురేష్ కుమార్ రెడ్డి.పలువురు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో ఏ.ఐ.సి.టి.ఈ మరియు ఎన్.సి.సి వారి సంయుక్త ఆధ్వర్యంలో యూనివర్సల్ హ్యూమన్ వాల్యూసుపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సోమ వారం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.యశ్వంత్ పాటిల్,శివాజీరావ్ ఎస్ జొంధ్లే ఇంజినీరింగ్ కళాశాల,మహారాష్ట్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా యశ్వంత్ పాటిల్ మాట్లాడుతూ యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ అనే విలువల బద్ధమైన విజ్ఞానం కోర్సును పద్ధతిగా స్వీయ అన్వేషణ ద్వారా అధ్యాపకులు మరియు విద్యా ర్థులు కలిసి అన్వేషణ చేయడం వీలు పడుతుంద న్నారు. అంతేకాకుండా మానవుని యొక్క అంతిమ లక్ష్యం సంతోషంగా మరియు ఐశ్వర్యవంతంగా ఉండడం.కానీ మనం ఈ విష యాన్ని మర్చిపోయి వివిధ రకాల కార్యక్రమాలను శ్రమతోటి భౌతిక అవ సరాల కోసం తాపత్రయ పడుతూ ఉంటాము.ఎప్పుడైతే మనకు సంతోషము మరియు ఐశ్వర్యవంతం కావాలనుకుంటాము.అది సరియైన అవగాహన తోటి సిద్ధిస్తుందన్నారు. జంతువులకు భౌతిక అవసరాలు మాత్రమే సరిపోతాయి కానీ మనుషులకు భౌతిక సదుపాయాలతోపాటుగా గౌరవ మర్యాదలు కూడా కావాలని,అది సరైన అవగాహన తోటి మాత్రమే సాధ్యమవుతుంది. సరైన అవగాహన అనేది మనిషి యొక్క అవ సరాల్లో భౌతిక అవసరాలనేటివి పాక్షికము మరియు తాత్కాలికము.మనిషికి కావలసిన సంతోషము మరియు ఐశ్వర్యము అనేది నిరంతర ప్రక్రియ.ఈవిషయానికిసంబంధించి అవగాహనను అధ్యాపకుల యందు విస్తృతంగా చొప్పించుట కొరకు తరగ తులను నిర్వహించారు.ఈ ప్రోగ్రామ్ ద్వారా అధ్యాపకులు తమ వ్యక్తిగత,సామాజిక బాధ్యతలను తెలుసుకుని,విలువల బద్ధంగా జీవితాన్నిగడపడంఎలాఅనేదితెలుసుకునే అవకా శాన్ని పొందగలరని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్ కే.శేష మహేశ్వరమ్మ,వైస్ ప్రిన్సి పాల్ జే.ఎన్.టి.యూ పులివెందుల, బి.రాఘవమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్,ఎన్.బి.కే.అర్ ఐ.టి,నెల్లూరు కళాశాల వివిధ విభాగాల నుంచి 70 మందిపైగా అధ్యాపక బృందం,సమన్వయకర్తలు డాక్టర్ బి.జగదీశ్‌బాబు,డా.రంజిత్‌భాస్కరన్ పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరం విజయవంతం

**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్ :**
మదనపల్లి పట్టణం కదిరి హైవే రోడ్డు అమ్మ చెరువు మిట్ట రంగనాథ్ పెట్రోల్ బంక్ ఎదురుగా మున్సిపల్ హైస్కూల్ నందు ఆదివారం మదనపల్లెలోని సాయి సంజీవని కిడ్నీ స్టోన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం బెంగళూరు చెందిన డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిఆర్ జగదీష్, పెరవలి శ్రీనివాసులు బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ వైద్య శిబిరం నందు మెగా ప్రముఖ డాక్టర్లు మంజునాథ్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య శిబిరంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య సేవలు అందించారని తెలిపారు. డాక్టర్ రవికుమార్ వైద్య శిబిరానికి ఎంతో సహకరించారు.ఈ వైద్య శిబిరంలో చికిత్స



పొందినవారికి వైద్య పరీక్షలు కిడ్నీ పరీక్షలు ఇలా పలు రకాలుగా స్కానింగ్ తీసి మందులు మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు. మెగా మెడికల్ వైద్య శిబిరానికి వైద్యం పొందడానికి దాదాపు 200 మందికి పైగా రావడం జరిగింది. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఈ కార్యక్రమానికి సహకరిం చారని, మరిన్ని ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వ హించడానికి అందరి అండదండలు ఉంటే మరిన్ని వైద్య సేవలు అందిస్తామని వారి పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి డా పి.రాజశేఖర్ రెడ్డి ఉపన్యాసించిన్నారు సబ్ కలెక్టర్ గారు తమ అమూల్య మైన సందేశం పంపిచారన్నారు. వారికీ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు డా. జగదీష్, పి.శ్రీనివాసులు, గుర్రము ఆనంద్ నాయుడు, పి. చంద్రశేఖర్, మీణ కుమారి,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై ఫిర్యాదు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి పై ఆదివారంచిన్నమండెం మండలం వండాడి గ్రామం కదిరివాండ్లపల్లి వైసిపి సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మరికొందరిపై కేసు నమోదు చేయాలని మండల టిడిపి నాయకులు సోమవారం సంబేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత దూషణలకు దిగి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరిపై చట్టపరంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి పార్టీ ఆదేశాల మేరకు రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో వీరిపై ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. ఏడాది పాలనలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసిన మంత్రిని దూషించడం మంచిది కాదన్నారు. రాష్ట్ర



ప్రజలుటిడిపి పార్టీకి 2024 ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టిన మాట వాస్తవం కాదా టికెట్ ఇవ్వలేదని పార్టీపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్కస్సుతో ఇలామతిభ్రమించిమాట్లాడడంమంచిది కాద న్నారు. అనంతరం సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం కు ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో యువగలంకోఆర్డినేటర్‌మండిపల్లె సిద్ధారెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు, కోటీశ్వర్ రెడ్డి ,సుబ్బరాజుయాదవ్,సంబేపల్లిసింగిల్‌విండో అధ్య క్షులు వంగిమళ్ళ శివప్రసాద్రెడ్డి తెలుగు యువత పొత్తూరి అశోక్, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

# బి కొత్తకోట నగర పంచాయతీ రూపురేఖలు మారుస్తా.. దాసరిపల్లి జయచంద్రరెడ్డి



**బికొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలంలోని నగర పంచాయతీ బీసీ కాలనీ పరిధిలో సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి డోర్ టు డోర్ కార్యక్రమంలో సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి జనం బాట పట్టి.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలనూ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను నిరుపేదలకు పింఛన్లు, ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఇంకా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున, నిరుద్యోగ భృతి, కుట్టు మిషన్లు, ఇలా ఎన్నో పథకాలను ప్రజల కోసం తీసుకు వచ్చామని, అలాగే గ్రామాల్లో పలు మౌలిక సదుపాయాలు రహదారులు త్రాగునీరు భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు ప్రజలకు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు వెంకటరమణ, డేరింగుల నారాయణ, ఎండి మస్తాన్, దాదం లోకనాథరెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి,నగీనా,మొటుకు శివ, గంజి మోహన, చావడి కిట్టన్న,రియాజ్ అలీఖాన్,గట్టు చంద్ర,తరుగు శివారెడ్డి, ఆది,శత్రుజ్ఞ, ఇమాంసాబ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ఇచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** సోమవారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

